క్లుప్తంగా

వేణుగోపాల స్వామి నాగవెల్లి



మడికొండ: కాజీపేట మండలం మడికొండ 64వ డివిజన్‌లోని వేణుగోపాల స్వామి ఆలయంలో ఉదయం స్వామివారికి ఉదయం పూర్ణాహుతి నిర్వహించి, రాత్రి గజవాహనంపై గ్రామంలోని పుర వీధుల్లో ఊరేగించారు. బండ్ల తీర్థం, నాగవెల్లి, ఏకాంతసేవ చేశారు. ఆలయ అధ్యక్షుడు కల్లెపు నరేష్, కమిటీ సభ్యులు కడార్ల నరేందర్, నార్లగిరి సతీష్, పత్తిపాక ఉపేంద్రచారి, రవీందర్, బోగి దయాకర్, డాక్టర్ తుమ్మ యాదగిరి, కార్పొరేటర్ ఆవాల రాధికరెడ్డి, దువ్వ నవీన్, దువ్వ శ్రీకాంత్, కంచనపల్లి వెంకటయ్య, పెండ్లి కృష్ణమూర్తి, బైరి లింగమూర్తి, ఓర్సు రాజు, అర్చకులు వెలగలేటి కృష్ణమాచార్యులు, ముస్కె శ్రీకాంత్, భక్తులు పాల్గొన్నారు.

గోవిందరాజుల వసంతోత్సవం



వరంగల్ చౌరస్తా: నగర నడిబొడ్డున గోవిందాద్రి కొండపై స్వయంభూగా వెలిసిన శ్రీదేవి, భూదేవి, నీలాదేవి సమేతుడైన గోవిందరాజ స్వామి వసంత ఉత్సవ ఊరేగింపు.. మేళతాళాల మధ్య శుక్రవారం వైభవంగా జరిగింది. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకుడు వరయోగుల శ్రీనివాసాస్వామి, కార్యనిర్వహణాధికారి మిట్టపల్లి భాస్కర్, శ్రీనివాస స్వామి, తిరునగరి నరసింహస్వామి, లక్ష్మణస్వామి, సంతోష్ స్వామి, వెంకటేశ్వర్లు, ప్రసాద్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాల జాతరకు తరలిన ప్రజలు

ఖిలా వరంగల్: హోలీ పర్వదినం సందర్భంగా మధ్యకోటలోని ప్రజలు శుక్రవారం సాయంత్రం కొమ్మాల జాతరకు తరలివెళ్లారు. ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్లబండ్లు, పలు రకాల వాహనాల్లో జాతరకు బయలుదేరి వెళ్లారు. అంతకుముందు స్వయంభూ శంభులింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకుని మొక్కులు సమర్పించారు.

విద్యార్థులకు నగదు పురస్కారం




కాజీపేట రూరల్: ఫాతిమామాత ఉత్సవాల్లో భాగంగా భక్తులు, విశ్వాసులు ఫాతిమా చర్చికి శుక్రవారం తరలివచ్చి ప్రార్థనలు చేశారని ఫాదర్ జి.అనుకిరణ్ తెలిపారు. ఉత్సవాల ముగింపులో భాగంగా విద్యార్థులకు బైబిల్‌పై క్విజ్ నిర్వహించారు. విజేతలకు నగదు, ప్రశంశ పత్రాలు అందజేశారు. పునీత సెసిలియా వరంగల్ పీఠగాయక బృందం ఫాదర్ నమిండ్ల సురేందర్ నేతృత్వంలో సంగీత దర్శకుడు నల్ల ప్రణీల్ ఆధ్వర్యంలో 100 మంది గాయకులు ప్రత్యేక గీతాలు ఆలపించారు.

మత సామరస్యానికి నిదర్శనం



ఖిలా వరంగల్: శాంతి, మత సామరస్యానికి పవిత్ర రంజాన్ మాసంలోని ఉపవాస దీక్ష ప్రతీక అని ఈద్గా మసీదు కమిటీ ఉపాధ్యక్షుడు ఎంఏ.జబ్బార్ అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ – ఖమ్మం జాతీయ రహదారిపై ఖిలా వరంగల్ ఈద్గా మసీదులో తవక్కల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం, హిందువుల ఐక్యతకు రంజాన్ నిదర్శనం అని పేర్కొన్నారు. ఎండీ.చాంద్‌పాషా, ఎండీ.హసన్ బేక్, షబ్బీర్, సాదిక్, అంకుష్, ఇంతియాజ్, దస్తగిరి, మాషుక్, సర్వర్, మహిబూబ్, వహీద్, యాకూబ్ పాల్గొన్నారు.

కీరదోసకు భలే గిరాకీ



కాజీపేట: వేసవి ఆరంభంలోనే ఎండలు మండిపోతుండటంతో కీర దోసకాయలకు భలే గిరాకీ ఉంది. వేసవికాలం కావడంతో ఉక్కపోతతో ప్రజలు చల్లదనాన్ని ఇచ్చే కాయలు, పండ్లు, జ్యూస్‌ల వైపు మొగ్గుచూపుతున్నారు. మధ్యాహ్నం వేళల్లో దోసకాయలు, పుచ్చకాయలు ఎక్కువగా తినడానికి ప్రజలు మక్కువ చూపుతున్నారు. ఎండలో తిరిగిన తర్వాత చల్లదనాన్నిచ్చే కాయలు తినడం వల్ల శరీరంలో ఉష్ణోగ్రత తగ్గి ఉపశమనం కలుగుతోంది. దోసకాయలు మార్కెట్‌లో కిలోకు రూ.20 నుంచి రూ.40 వరకు ధర పలుకుతోంది. తోపుబండ్లపై కీరదోసకు ఉప్పు, కారం కలిపి విక్రయించే కాయకు రూ.10 వసూలు చేస్తున్నారు. తోపుడు బండ్లపై కీరదోస విక్రయించేవారు నగరంలో వంద మందికిపైగా ఉంటారు.

మిన్నంటిన హోలీ సంబురాలు



హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, తదితరులు



నిట్‌లో సంబురాలు జరుపుకుంటున్న అధ్యాపకులు, విద్యార్థులు



హనుమకొండలో సంబురాల్లో మునిగితేలుతున్న విద్యార్థినులు



వరంగల్: రంగులు చల్లుకుంటున్న యువకులు





జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో..



వేడుకల్లో ఎమ్మెల్యే నాయిని, కాంగ్రెస్ నేత స్వర్ణ, సీపీ సన్‌ప్రీత్ సింగ్



ఖిలా వరంగల్: విశ్వనాథకాలనీలో హోలీ వేడుకల్లో స్థానికులు



హనుమకొండలోని టీఎస్‌ఈఈయూ - 327 కార్యాలయంలో యూనియన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్, తదితరులు



హసన్‌పర్తి: కిట్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ సంబురాలు జరుపుకుంటున్న వాకర్స్



మడికొండ: హోలీ వేడుకల్లో నాయకులు, తదితరులు



గోపాల్‌పూర్‌లో..



గణేశ్‌నగర్‌లో..



కాశిబుగ్గ సిద్దయ్య హోటల్ వద్ద హోలీ సంబురాలు



కాజీపేట: వడ్డేపల్లి ట్యాంక్ బండ్‌పై వాకర్స్ అసోసియేషన్ సభ్యులు



హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లో హోలీ వేడుకల్లో సైకిల్ వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు, వాకర్స్



ఆవోపా భవన్‌లో సంబురాల్లో సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వల్లాల సత్యనారాయణ, ఇమ్మడి పుల్లయ్య, బాధ్యులు



హోలీ రంగులతో వరంగల్ జిల్లా కళాకారులు



శివనగర్‌లో..



వరంగల్: హోలీ సంబురాల్లో యువకులు



కాజీపేట అర్బన్: శ్రీవ్యాస ఆవాసంలో..



హసన్‌పర్తిలో హోలీ వేడుకలు

ఖిలా వరంగల్: నగరవ్యాప్తంగా హోలీ సంబురాలు శుక్రవారం అంబరాన్నంటాయి. అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ నాయకులు, విద్యార్థులు, యువకులు కేరింతలు కొడుతూ రంగులు చల్లుకుంటూ ఉత్సాహం, ఉల్లాసంగా ఆనందోత్సవాల్లో మునిగితేలారు. మహిళలు బృందాలుగా ఏర్పడి పరస్పరం రంగులు పూసుకున్నారు.

నిట్‌లో..

కాజీపేట అర్బన్: నిట్ వరంగల్‌లోని ఆడిటోరియం ఆవరణలో శుక్రవారం హోలీ వేడుకలను ప్రకృతి సహజ సిద్ధమైన రంగులతో జరుపుకున్నారు. నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుదీ, ప్రొఫెసర్లు, విద్యార్థులు రంగులు పూసుకుంటూ, ఆటలు ఆడుకుంటూ సంబురంగా వేడుకలు జరుపుకున్నారు.

హంటర్‌రోడ్డులో..

హంటర్‌రోడ్డులోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన హోలీ వేడుకలకు పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ పసునూరి దయాకర్, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, కార్పొరేటర్ మామిండ్ల రాజు, ఈవీ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శ్రీవ్యాస ఆవాసంలో..

హంటర్‌రోడ్డులోని శ్రీవ్యాస ఆవాసంలో సులక్ష్య సేవా సమితి వ్యవస్థాపకుడు మండువ సంతోష్ ఆధ్వర్యంలో ఆవాసంలోని చిన్నారులతో సహజ సిద్ధమైన రంగులతో వేడుకలను జరుపుకున్నారు.

హసన్‌పర్తిలో..

హసన్‌పర్తి: హోలీ పర్వదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల నుంచి వృద్ధుల వరకు హోలీ రంగుల్లో మునిగితేలారు. మండలంలోని హసన్‌పర్తి, భీమారం, వంగపహాడ్, ఎర్రగట్టు గుట్టతో పాటు చుట్టుపక్కల గ్రామాలు, కాలనీల్లో హోలీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. కిట్స్, హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

46, 64వ డివిజన్లలో..

మడికొండ: కాజీపేట మండలంలోని 46, 64వ డివిజన్లలోని మడికొండ, రాంపూర్, టేకులగూడెం, అయోధ్యపురం గ్రామాల్లో ప్రజలు హోలీ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని పండుగ శుభాకాంక్షాలు తెలుపుకున్నారు. వేడుకల్లో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు మునిగాల సరోజన, ఆవాల రాధికరెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీఓఎస్ కాలనీలో..

హన్మకొండ: హనుమకొండ ఎన్జీఓఎస్ కాలనీలో హోలీ సంబురాలు శుక్రవారం జరుపుకున్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో యాంకర్ పల్లె రాములుతో కలిసి వేడుకలు జరుపుకున్నారు.

టీఎస్ ఈఈయూ –327 కార్యాలయంలో..

హనుమకొండ వడ్డేపల్లి రోడ్డులోని తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్‌ఈఈయూ) – 327 కార్యాలయంలో హోలీ సంబురాలు జరుపుకున్నారు. వేడుకల్లో యూనియన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్, ఎస్పీడీసీఎల్ కంపెనీ సెక్రటరీ పి.మహేందర్ రెడ్డి, యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దొనికల సదయ్య, కార్యదర్శి చిట్ల ఓదెలు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, కార్యదర్శి మచ్చిక బుచ్చయ్య గౌడ్, నాయకులు జస్వంత్ కుమార్, సునీల్, బొమ్మి రాజు, నాయకులు పాల్గొన్నారు.

హన్మకొండ కల్చరల్: హోలీ పండుగను పురస్కరించుకుని నగరవాసులు శుక్రవారం సంబురాలు నిర్వహించుకున్నారు. అపార్ట్‌మెంట్లు, వీధుల్లో మహిళలు, పురుషులు, పిల్లలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. పరీక్షల సమయం కావడంతో వేడుకలు కాస్త తగ్గినట్లు కనిపించాయి.

మహాబోధిని రక్షించుకుందాం..



ధర్నా చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

హన్మకొండ: బోధగయా – మహాబోధి బుద్ధ విహార్‌ను బౌద్ధులతో నిర్వహించాలని, బీటీ యాక్ట్ 1949ని రద్దు చేయాలని అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధుపాక ఎల్లయ్య డిమాండ్ చేశారు. బోధగయాను రక్షించి, బుద్ధ విహార్‌ను నిర్వహించే పూర్తి బాధ్యత బౌద్ధ భిక్షువులకే ఇవ్వాలని కోరారు. బోధగయాలో పోరాటం చేస్తున్న బౌద్ధ భిక్షువులకు సంఘీభావంగా హనుమకొండ అంబేడ్కర్ కూడలిలోని గౌతమ బుద్ధ విగ్రహ ప్రాంగణంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దార్థుడు బోధి వృక్షం కింద ధ్యానం చేసి జ్ఞానోదయం పొందిన బుద్ధగయాలోని ప్రాంతంలో బౌద్ధ వ్యవహారాలను బీటీ యాక్ట్ 1949 కింద ఏర్పాటు చేసుకొని బౌద్ధ సంప్రదాయాలను కొనసాగిస్తూ ఉన్నారని అన్నారు. అందులో నలుగురు బ్రాహ్మణులు, నలుగురు బంతేజీలు, కలెక్టర్ సభ్యులుగా ఉండి బౌద్ధ వ్యవహారాన్ని కొనసాగించాల్సిన ప్రాంతంలో ప్రస్తుతం బ్రాహ్మణులే బౌద్ధ వ్యవహారాలను కొనసాగించాలని కుట్రపూరితంగా బంతేజీలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ ఉద్యమకారుడు సోమ రామ్మూర్తి, ఆల్ ఇండియా ఓబీసీ జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఏనుట్ల రవీందర్, అంబేడ్కర్ యువజన సంఘం సభ్యుడు డాక్టర్ నవీన్, బీఎల్ఎఫ్ నాయకుడు ఐతం నగేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థిక సాయం చేస్తున్న కమిటీ సభ్యులు

మడికొండ: కాజీపేట మండలం మడికొండ గ్రామానికి చెందిన గుడిపాటి కీర్తన్ (14) అనారోగ్య సమస్యతో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులకు అంబేడ్కర్ వార్డు కమిటీ సభ్యులు రూ.32,500 నగదును శుక్రవారం అందజేశారు.

ఐసీఏఐ బ్రాంచ్ అధ్యక్షుడిగా సత్యనారాయణ



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గం

వరంగల్ చౌరస్తా: ఐసీఏఐ వరంగల్ బ్రాంచ్ చైర్మన్‌గా సీఏ సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు హంటర్ రోడ్డులోని కార్యాలయంలో కార్యవర్గ సభ్యులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వైస్ చైర్మన్‌గా మదారపు సుజిత్, కార్యదర్శిగా వినీల్ రావు, కోశాధికారిగా ఎ.నిఖిత, స్టూడెంట్ అసోసియేషన్ చైర్మన్ భగవాన్, ఎంసీ మెంబర్‌గా భరత్‌రాజ్ బాధ్యతలు చేపట్టారు. ముఖ్యఅతిథులుగా సీఏ ప్రసన్నకుమార్, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ ముప్పాల శ్రీధర్, రీజినల్ కౌన్సిల్ చైర్మన్ రేవతి రఘునాథన్, రీజనల్ కౌన్సిల్ కోశాధికారి భాను నారాయణరావు, రీజినల్ కౌన్సిల్ మెంబర్ సునీల్, రీజినల్ కౌన్సిల్ మెంబర్ తిరుపతయ్య హాజరయ్యారు. కార్యక్రమంలో సీఏలు దేవసహాయం, శ్రవణ్‌కుమార్, గోపీచంద్, కరుణాకర్, అగర్వాల్, రాఘవరెడ్డి రాజు, మనుకుమార్, శ్రీపాల్ రెడ్డి, రాజు, రామకృష్ణ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి



బల్దియా కార్యాలయంలో దీక్షలు చేస్తున్న నాయకులు

హన్మకొండ: ఎస్సీ వర్గీకరణ అమలు చేశాకే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు, మాజీ పొలిట్ బ్యూరో సభ్యుడు బొడ్డు దయాకర్ మాదిగ డిమాండ్ చేశారు. హనుమకొండ బాలసముద్రం ఏకశిలా పార్కు వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 6వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లలో వాటా కల్పించాలని సూచించారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరారు. ఎస్సీ వర్గీకరణను మూడు గ్రూపులుగా కాకుండా నాలుగు గ్రూపులుగా విభజించి అన్ని కులాలకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. దీక్షలో ఎంఎస్పీ జాతీయ నాయకుడు మంద కుమార్‌మాదిగ, ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు సుకుమార్, నాయకులు జన్ను దినేష్ మాదిగ, బండారి సురేందర్ మాదిగ, చాతల్ల శివ మాదిగ, మంద చిన్నరాజు మాదిగ, మంద వర్ధన్ మాదిగ, కిరణ్ మాదిగ, భిక్షపతి మాదిగ, రాము మాదిగ, మధు పాల్గొన్నారు.

మాదిగల ఆవేదనను అర్థం చేసుకోవాలి

వరంగల్ అర్బన్: మాదిగల ఆవేదనను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అర్థం చేసుకోవాలని మాదిగ ఉద్యోగుల సమైక్య వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ పల్లె ఉదయ్ మాదిగ విజ్ఞప్తి చేశారు. వరంగల్ బల్దియా ప్రధాన కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్, దాని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహార దీక్షలు శుక్రవారం 5వ రోజుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఉదయ్ మాదిగ మాట్లాడుతూ రిజర్వేషన్ల వర్గీకరణే మాదిగలకు నిజమైన రంగుల పండుగ అని అన్నారు. 59 ఉపకులాలకు జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ చేసినప్పుడే న్యాయం జరిగినట్లు అని స్పష్టం చేశారు. వర్గీకరణ అమలు చేసేవరకు అన్ని ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘాల నాయకులు గంగారపు మల్లన్న మాదిగ, ఇసంపెల్లి రాజు మాదిగ, జన్ను ఆనంద్ మాదిగ, జన్ను మాణిక్యం, చేరాలు మాదిగ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగట్టు స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- వైభవంగా వేంకటేశ్వర స్వామి శోభాయాత్ర
- మొక్కులు సమర్పించుకున్న భక్తులు



స్వామివారి శోభాయాత్ర



పట్టువస్త్రాలు సమర్పిస్తున్న పరికిపండ్ల నరహరి

హసన్‌పర్తి: ఎర్రగట్టు వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. హసన్‌పర్తి – భీమారం గ్రామాలు సంయుక్తంగా ఐదురోజుల పాటు ఈ ఉత్సవాలు నిర్వహించనున్నాయి. ఆయా గ్రామాల నుంచి అలివేలుమంగ వేంకటేశ్వర స్వామి ప్రతిమలను రథాలపై ప్రతిష్ఠించారు. స్థానిక ఆలయాల నుంచి గ్రామాల్లోని పుర వీధుల్లో స్వామివారి శోభాయాత్ర వైభవంగా సాగింది. తొలుత ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాయంత్రం 5గంటలకు ప్రారంభమైన ఊరేగింపు.. రాత్రి 10 గంటలకు ఎర్రగట్టు దేవాలయానికి చేరుకుంది. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని దేవన్నపేట నుంచి ఎర్రగట్టు గుట్ట వరకు ఏనుగు రథాల ఊరేగింపు సాగింది.

స్వామివారి శోభాయాత్ర

స్వామివారి శోభాయాత్ర సందర్భంగా భక్తులు ఎదురొచ్చి మొక్కులు సమర్పించారు. బ్యాండ్‌మేళాలు, కోలాటాల ప్రదర్శనల మధ్య కనులపండువగా శోభాయాత్ర సాగింది. కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆలయంలో స్థానిక ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గురుమూర్తి శివకుమార్, జక్కుల రజిత, అరుణకుమారి, ఉత్సవ కమిటీ చైర్మన్ ఆరెల్లి వెంకటస్వామి, ఈఓ వెంకట్రామ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నర్సింహారెడ్డి, ధర్మకర్తలు, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు కిరణ్, గడ్డం శివరాం, జె.రవి, వీసం సురేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్రీధర్, పిట్టల కుమారస్వామి, కృష్ణమూర్తి, ఆకుల కుమార్ పాల్గొన్నారు. శోభాయాత్ర సందర్భంగా ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు యువకులకు గాయాలు కాగా, వారిని ఆస్పత్రికి తరలించారు.

స్వామివారికి పట్టు వస్త్రాల సమర్పణ

ఎర్రగుట్ట స్వామి వారికి మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి శుక్రవారం పట్టువస్త్రాలు సమర్పించారు. చింతగట్టుకు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి నరహరి.. ప్రతిఏటా స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నరహరి మాట్లాడుతూ ఆలయానికి స్వాగత తోరణం నిర్మిస్తానని హామీ ఇచ్చారు. సరోజన, రాము, లక్ష్మణ్, మహేష్, శ్రీనివాస్, వేణు, అశోక్, సత్యనారాయణ, పసుమంత్ పాల్గొన్నారు.

కనులపండువగా కల్యాణం



ఎర్రగట్టు వేంకటేశ్వరస్వామి కల్యాణం శుక్రవారం రాత్రి కనుల పండువగా జరిగింది. దేవస్థాన కల్యాణ మండపంలో వేద మంత్రోచ్చరణల మధ్య కల్యాణ ఘట్టం నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ ఆరెల్లి వెంకటస్వామి, ధర్మకర్తలు శీలం రమేష్, సంతోష్, కనపర్తి రాజు, పోతరాజు శ్యామల, చింతల రమేష్, సురేష్, విజేందర్, సదానందం, కార్పొరేటర్లు జక్కుల రజిత, గురుమూర్తి శివకుమార్, అరుణకుమారి, మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు, ఆలయ ఈఓ వెంకట్రామ్ తదితరులు పాల్గొన్నారు.